తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
ఆదివారం, డిసెంబర్ 07, 2025 | సంపుటి-1 సంచిక-354 పేజీలు- 10
The Largest Readers Local Digital Daily

## బీఆర్ఎస్ ఢిల్లీలో లేదు.. గల్లీలో లేదు

- బిజెపి అభ్యర్థులు గెలిస్తేనే గ్రామాలభివృద్ధి
- ప్రజా స్వామ్యాన్ని వ్యతిరేకంగా ఐదు నుంచి పది లక్షల వరకు సర్పంచ్ పదవి కోసం వేలంపాటలు
- వేలంపాట పెట్టి కొనడం చాలా బాధాకరం
- గ్రామ అభివృద్ధికి పాటుపడేది బీజేపీ
- బీఆర్ఎస్ పార్టీ సర్పంచులు గెలిస్తే గ్రామ అభివృద్ధి కుంటు పడుతుంది
- మెదక్ ఎంపి రఘునందన్ రావు



4



## ఇసుక దొరకక నిలిచిన ఇందిరమ్మ ఇళ్లు!

3

- నత్తనడకన పనులు
- మెదక్ జిల్లాలో మొదటి దశలో 9,209 వరకు ఇళ్లు మంజూరు
- చర్యలు తీసుకోవడంలో అధికారుల నిర్లక్ష్యం
- కలెక్టర్ పనులు వేగవంతం చేయాలని ఆదేశించినా సాగని వైనం
- ఆగమైతున్న లబ్ధిదారులు

కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ఆదిలోనే హంస పాదు అన్న చందాన నత్త నడక నడుస్తోంది. లబ్ధిదారులకు సరిపడా ఇసుక లభించక ఇండ్ల నిర్మాణాలు నిలిచిపోతున్నాయి. జిల్లా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ★సిరి న్యూస్ అందిస్తున్న ప్రత్యేక కథనం.

కే.వి.రవీందర్, సిరి న్యూస్ ఉమ్మడి మెదక్ జిల్లా న్యూస్ కో ఆర్డినేటర్





## ఏకగ్రీవాల జోరు..

- పల్వట్ల సర్పంచ్‌గా రాణి మహిపాల్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక
- గ్రామ ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను
- సర్పంచ్ న్యాలకంటి రాణి మహిపాల్ రెడ్డి
- సరాఫ్ పల్లి సర్పంచ్ ఏకగ్రీవం.. నందికంటి రామచంద్రారెడ్డి
- అందోల్ లో స్థానిక సమరు పోరులో ఏకగ్రీవం
- కాంగ్రెస్ సర్పంచ్ గా నలుగురు, బీఆర్ఎస్ సర్పంచ్ గా ముగ్గురు

2

మొదటి విడుత స్థానిక సంస్థల ఎన్నికల పర్వం కీలక దశకు చేరింది. నామినేషన్ల ఉపసంహరణకు గడువు ముగిసింది. పలువురు అభ్యర్థులు నామినేషు విత్ డ్రా చేసుకోవడం, చాలాచోట్ల సర్పంచ్, వార్డు స్థానాలకు ఒక్కొక్కరే బరిలో ఉండడంతో ఆయా స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. ఉమ్మడి జిల్లాలో దాదాపు పదుల సంఖ్య దాకా పంచాయతీలు ఏకగ్రీవమైనట్లు తెలిసింది.

## ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా..



- ఉంగరం గుర్తుకే ఓటేయండి..
- మీతో అనునిత్యం మీకు అండగా ఉంటా
- మీలో ఒకడిగా నిలబడి మీ తోడు ఉంటా
- ఘణపూర్ సర్పంచ్ అభ్యర్థి ఆకుల రవీ

5

# ఏకగ్రీవాల జోరు..

- పల్వట్ల సర్పంచ్‌గా రాణి మహిపాల్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక
- గ్రామ ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను
- సర్పంచ్ న్యాలకంటి రాణి మహిపాల్ రెడ్డి
- సరాఫ్ పల్లి సర్పంచ్ ఏకగ్రీవం.. నందికంటి రామచంద్రారెడ్డి
- అందోల్ లో స్థానిక సమరు పోరులో ఏకగ్రీవం
- కాంగ్రెస్ సర్పంచ్ గా నలుగురు, బీఆర్ఎస్ సర్పంచ్ గా ముగ్గురు

**మొదటి విడుత స్థానిక సంస్థల ఎన్నికల పర్వం కీలక దశకు చేరింది. నామినేషన్ల ఉపసంహారణకు గడువు ముగిసింది. పలువురు అభ్యర్థులు నామినేష్లు విత్ డ్రా చేసుకోవడం, చాలాచోట్ల సర్పంచ్, వార్డు స్థానాలకు ఒక్కొక్కరే బరిలో ఉండడంతో ఆయా స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. ఉమ్మడి జిల్లాలో దాదాపు పదుల సంఖ్య దాకా పంచాయతీలు ఏకగ్రీవమైనట్లు తెలిసింది.**

## పల్వట్ల సర్పంచ్‌గా రాణి మహిపాల్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

- గ్రామ ప్రజలు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను
- సర్పంచ్ న్యాలకంటి రాణి మహిపాల్ రెడ్డి



**వట్పల్లి : డిసెంబర్ 6 (సిరిన్యూస్) :**వట్పల్లి మండల పరిధిలోని పల్వట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా న్యాలకంటి రాణి మహిపాల్ రెడ్డిని అధికారులు ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు ప్రకటించారు. గ్రామ ప్రజల మద్దతుతో ఆమె ఏకగ్రీవంగా ఎన్నిక కావడం గ్రామంలో విశేష ఉత్సాహాన్ని తీసుకొచ్చింది. న్యాలకంటి రాణి మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలు తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ.. ఆ నమ్మకాన్ని ఎల్లవేళలా నిలబెట్టుకుంటానని హామీ ఇచ్చారు. గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామంలో ఉన్న ప్రతి సమస్యకు ప్రజల వెంటే నిలబడి పరిష్కరించే బాధ్యత తనదే అన్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీటి సమస్యలు, వీధి లైట్లు వంటి అన్ని మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. గ్రామ ప్రజలే నా బలం నా బలగం అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని వివిధ పార్టీ కార్యకర్తలు, యువకులు, మహిళలు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



## సరాఫ్ పల్లి సర్పంచ్ ఏకగ్రీవం... నందికంటి రామచంద్రారెడ్డి



**చౌటకూర్ డిసెంబర్ 6 (సిరిన్యూస్) :**చౌటకూర్ మండలం సరాఫ్ పల్లి పంచాయతీ సర్పంచ్ గా నందికంటి రామచంద్రారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ మద్దతుతో నామినేషన్ దాఖలు చేసిన రామచంద్రారెడ్డికి పోటీగా నిలిచిన ముగురు అభ్యర్థులు ఉపసంహరించుకోవడంతో ఏకగ్రీవం సుగమమైంది. మొత్తం 8 వార్డులకు గానూ 3, 5, 8 వార్డు పదవులు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 5 వార్డులకు ఈ నెల 14న పోలింగ్ జరగనుందని ఈ పంచాయతీలో కూడా ఎన్నికలకు కూడా అమలులో ఉంటుందని ఎన్నికల అధికారులు వెల్లడించారు.

# స్థానిక సమర పోరులో ఏకగ్రీవం

- కాంగ్రెస్ సర్పంచ్ గా నలుగురు
- బీఆర్ఎస్ సర్పంచ్ గా ముగ్గురు

**అందోల్, డిసెంబర్ 6 (సిరి న్యూస్) :**సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గంలో రెండవ విడతలో నేటితో ముగిసిన సర్పంచ్ వార్డు మెంబెర్స్ నామినేషన్స్ విత్ డ్రా ప్రక్రియ శనివారంతో ముగిసింది. ఈ ప్రక్రియలో భాగంగా చౌటకూర్ సరాఫ్ పల్లి కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి రామచంద్రారెడ్డి ఏకగ్రీవం.మూడు మెంబెర్స్ ఏకగ్రీవం ఏడు వార్డులకు ఎన్నిక బరిలో ఉన్నారు.అందోల్ మండలం కొండారెడ్డి పల్లిలో బిఆర్ఎస్ అభ్యర్థి కేతవత్ హోంసింగ్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.పుల్కల్ మండలం లక్ష్మీ సాగర్ తండా బిఆర్ఎస్ అభ్యర్థి ఉప్పరి లక్ష్మన్ ఏకగ్రీవం. ఎనిమిది వార్డులు ఏకగ్రీవం అయ్యాయి.పుల్కల్ మండలం మిన్పూర్ తండా కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి రామావత్ శంకర్ ఏకగ్రీవం వార్డులకు ఎన్నిక అయ్యారు. పుల్కల్ మండలం రాయిపాడ్ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి మ్యాతరి రాజు ఏకగ్రీవం. మూడు వార్డులు ఏకగ్రీవం ఐదు వార్డులకు ఎన్నిక జరగనుందని వట్ పల్లి మండలం పల్వట్ల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి న్యాలకంటే రాణి మహిపాల్ రెడ్డి ఏకగ్రీవం ఎనిమిది వార్డులు ఏకగ్రీవం అయ్యాయి.రాయికోడ్ మండలం కుస్నూర్ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి రాజ శేఖర్ గౌడ్ ఏకగ్రీవం. బరిలో వార్డు సభ్యులు ఉన్నారని వారికి ఎన్నికలు జరగనున్నాయని ఆయా గ్రామపంచాయతీలో ఎన్నికలు ముగిసే వరకు ఎలక్షన్ కోడ్ అమలులో ఉంటుందని ఎన్నికల అధికారులు వెల్లడించారు.








## చెర్లపల్లి గ్రామ సర్పంచ్ ఏకగ్రీవం

- శుభాకాంక్షలు తెలిపిన మాజీ సర్పంచ్ పోతుల అశోక్ రెడ్డి

**వెల్దుర్తి, డిసెంబర్ 06, (సిరి న్యూస్):**వెల్దుర్తి మండలం చెర్లపల్లి గ్రామ సర్పంచ్ గా లంబాడి అరుణ ను ఏకగ్రీవ సర్పంచిగా ఉప సర్పంచ్ గోదాల పెంటారెడ్డినీ గ్రామస్తులు ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ ఉప సర్పంచ్ లను మాజీ సర్పంచ్ పోతుల అశోక్ రెడ్డి గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధి ప్రజల సంక్షేమం దిశగా కృషి చేయాలని ప్రజాసేవను ప్రధాన ధ్యేయంగా కొనసాగించాలని వారికి సూచించారు. గ్రామ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకొని పారదర్శక పాలనను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇసుక దొరకక నిలిచిన ఇందిరమ్మ ఇళ్లు!

- నత్తనడకన పనులు
- మెదక్ జిల్లాలో మొదటి దశలో 9,209 వరకు ఇళ్లు మంజూరు
- చర్యలు తీసుకోవడంలో అధికారుల నిర్లక్ష్యం
- కలెక్టర్ పనులు వేగవంతం చేయాలని ఆదేశించినా సాగని వైనం
- ఆగమైతున్న లబ్ధిదారులు






కే వి రవీందర్, సిరి న్యూస్ ఉమ్మడి జిల్లా న్యూస్ కో ఆర్డినేటర్
(పెద్ద శంకరం పేట, సిరి న్యూస్)

మెదక్ జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం మొదటి దశలో 9,181 నుంచి 9,209 ఇళ్లు మంజూరై, నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. ఇప్పటి వరకు వేలాది ఇళ్లకు బేస్‌మెంట్, గోడలు, స్లాబులు పూర్తి చేసి, కొన్ని గ్రామాల్లో గృహ ప్రవేశాలు కూడా జరిగాయి. ప్రస్తుత పురోగతి జిల్లాలో 6 అసెంబ్లీ నియోజకవర్గాలు, 21 మండలాల్లో పనులు జరుగుతున్నాయి. 4,327 ఇళ్లు ప్రారంభమై, 2,439కు బేస్‌మెంట్, 944కు గోడలు, 673కు స్లాబులు పూర్తి చేశారు. 24 ఇళ్లు పూర్తి అయ్యాయి, మరికొన్ని గ్రామాల్లో ప్రారంభోత్సవాల కు సిద్ధం చేస్తున్నారు. అయితే ఇసుక కొరత వల్ల 4,882 ఇళ్ల నిర్మాణం ఆలస్యమవుతోంది. లబ్ధిదారుల అనాసక్తి కూడా కొన్ని చోట్ల పురోగతిని ప్రభావితం చేసింది. అధికారులు ఇసుక బజార్లు ఏర్పాటు, ఉచిత ఇసుక సరఫరా చేస్తున్నారు. ప్రభుత్వ చర్యలు కలెక్టర్ రాహుల్ రాజ్ తరచూ సమీక్షలు నిర్వహించి, పనులు వేగవంతం చేయాలని ఆదేశిస్తున్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 90 పని దినాలు, స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక సహాయం అందిస్తున్నారు. షేర్ వాల్ టెక్నాలజీ తో మోడల్ ఇళ్లు నిర్మించారు.

## షేర్ వాల్ టెక్నాలజీ...

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ప్రధానంగా షేర్ వాల్ టెక్నాలజీ ఉపయోగిస్తున్నారు. ఇది అల్యూమినియం ఫ్రేమ్ వర్క్, కాంక్రీట్ గోడలతో ఇటుకలు లేకుండా 15 రోజుల్లో ఇల్లు పూర్తి చేస్తుంది. ఈ సాంకేతికత తో మెదక్, కామారెడ్డి వంటి జిల్లాల్లో మోడల్ ఇళ్లు నిర్మించారు, జీవితకాలం 30 సంవత్సరాలు. మానిటరింగ్ సాంకేతికతలు పథక అమలులో కృత్రిమ మేధస్సు (ఏ ఐ), శాటిలైట్ సేవలు వాడుతున్నారు, ఇవి లబ్ధిదారుల ముఖాలు, ఇల్లు స్థలాలు, నిర్మాణ ప్రగతిని గుర్తించి అక్రమాలను నిరోధిస్తాయి. ఇందిరమ్మ ఇళ్లు అప్లికేషన్ లో ఏ ఐ ఆధారిత ఫొటోలు, ఆధార్ లింక్ తో డబ్బు బదిలీలు చేస్తున్నారు. ఇతర విశేషాలు ఈ టెక్నాలజీ తో 400-600 స్క్వేర్ ఫీట్ ఇళ్లు (హాల్, బెడ్ రూమ్, కిచెన్, రెండు బాత్రూమ్‌లు) 5 లక్షల రూపాయల్లో నే నిర్మిస్తారు, కొన్ని చోట్ల 75-120 గజాల స్థలంలో. వేదాన్ ఇన్‌ఫ్రా టెక్ వంటి కంపెనీలు 6 మంది కార్మికులతో 16 గంటల పనితో ఇల్లు పూర్తి చేస్తున్నారు.తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు ఇసుకను ఉచితంగా లేదా చాలా తక్కువ ధరకు సరఫరా చేయాల్సి ఉంది. ఇది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో అమలవుతోంది.

## సరఫరా విధానం...

ఒక్కో ఇంటికి 25 క్యూబిక్ మీటర్ల ఇసుకను నాలుగు విడతల్లో అందించాలి. ఇసుక లేని జిల్లాలకు పక్క జిల్లాలు, లేదా టీ జీ ఎం డీ సీ రీచ్‌ల నుంచి సేకరించాలి. ఇసుక రవాణాకు రిజిస్టర్డ్ ట్రాక్టర్లు ఉపయోగించాలి. ధరలు, ప్రయోజనాలు లబ్ధిదారులకు టన్నుకు రూ.1,200 లేదా అంతకంటే తక్కువ ధరకు అందించాలి. ప్రస్తుతం మార్కెట్ లో ధరలు రూ.2,600-3,100 వరకు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం వీక్లీ బిల్లులు చెల్లించి సరఫరాను నిర్ధారిస్తోంది.

## అమలు స్థితి...

2025 జనవరి నుంచి ప్రత్యేక మార్గదర్శకాలు, కమిటీలు ఏర్పాటు చేసి అధ్యయనం పూర్తి చేశారు, ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా టోకెన్ బుకింగ్ తో ఇసుక సరఫరా చేయాల్సి ఉంది.. అయితే చాలా చోట్ల ఇసుక సరఫరా లేక ఇళ్ళ నిర్మాణాలు నిలిచిపోయాయి. మండల కేంద్రమైన పెద్ద శంకరం పేట లో మెదక్ రోడ్డు లో స్వాతి సత్యనారాయణ అనే లబ్ధిదారుడు ఇసుక లభించక తన ఇంటి నిర్మాణం పనులు నిలిపివేశారు.

## నిధుల విడుదల ఎలా..

ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ప్రభుత్వం ప్రతి లబ్ధిదారుడి కి మొత్తం రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తుంది, ఇది నాలుగు విడతలుగా విడుదల అవుతుంది. నిర్మాణ ఖర్చు మొత్తం రూ.7-8 లక్షల వరకు పడుతుందని, మెటీరియల్ ధరల పెరుగుదలతో లబ్ధిదారులు అదనపు డబ్బు పెట్టాల్సి వస్తుందని ఫిర్యాదులు ఉన్నాయి.



## నిధుల విడుదల వివరాలు..

పునాది/బేస్‌మెంట్ పూర్తి తర్వాత, రూ.1 లక్ష. గోడలు పూర్తి తర్వాత: రూ.1-1.25 లక్షలు.స్లాబ్ పూర్తి తర్వాత: రూ.1.75-2 లక్షలు. ఇల్లు పూర్తి తర్వాత: మిగిలిన మొత్తం మెటీరియల్ ఖర్చులు, సహాయాలు ప్రభుత్వం 8 ట్రాక్టర్ల ఇసుక ఉచితం, సిమెంట్/స్టీల్ తక్కువ ధరలు, ఇటుకలు రూ.5-8 కు అందిస్తుంది (ప్రతి ఇంటికి 10-12 వేల ఇటుకలు, రూ.10 వేల సేవింగ్స్). మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 90 రోజుల కూలీ (రోజుకు రూ.307, మొత్తం రూ.27,630), డ్వాక్రా లోన్లు రూ.2 లక్షల వరకు అందిస్తారు. ఇల్లు కనీసం 400 చదరపు అడుగులు ఉండాలి.

## సంగారెడ్డి జిల్లాలో...

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు మొదటి విడతలో 7,622 నుంచి 9,209 ఇళ్ల మధ్య ప్రగతి సాధిస్తున్నాయి, కానీ ఇసుక కొరత వల్ల పూర్తి స్థాయిలో సాగడం లేదు. ప్రస్తుత ప్రగతి జిల్లాలో మొదటి ఫేజ్ లో 7,622 ఇండ్లలో 14 ఇళ్లు పూర్తి చేశారు, 5,417 బేస్‌మెంట్ స్థాయిలో, 1,915 రూఫ్ లెవల్ లో, 795 ఆర్ సీ సీ స్థాయిలో ఉన్నాయి. మొత్తం మంజూరైన 9,209 ఇళ్లలో 4,327 మాత్రమే ప్రారంభమయ్యాయి, మిగిలినవి ఇసుక అందుబాటు లేకపోవడంతో ఆగిపోయాయి. ఇంకా 45% ఇళ్లు ప్రారంభం కాని పరిస్థితి ఉంది. ఇక్కడ కూడా ఇసుక కొరత ప్రధాన సమస్యగా నిలిచింది, సంగారెడ్డి, సిద్దిపేట, పటాన్‌చెరు నియోజక వర్గాల్లో శాండ్ బజార్లు ఏర్పాటు కాక పోవడం వల్ల నిర్మాణం మందగించింది. నిర్లక్ష్యం చూపితే కఠిన చర్యలు తీసుకుంటామని హౌసింగ్ కార్యదర్శి విపి గౌతమ్ హెచ్చరించారు. దీనికి తోడు 45 రోజుల్లో స్టార్ట్ చేయని ఇళ్లను రద్దు చేస్తారని ప్రకటించారు. ప్రభుత్వ చర్యలు జిల్లాకు మొత్తం 18,000 ఇళ్లు కేటాయించారు, ప్రతి నియోజకవర్గానికి 3,500. నిర్మాణాన్ని వేగవంతం చేయడానికి భూమి పూజలు, ఇటుకల తయారీ శిక్షణలు చేపట్టారు. ప్రభుత్వం నిరుపేదలకు త్వరగా ఇళ్లు అందించేలా పూర్తి స్థాయిలో పని చేస్తోంది.

# బీఆర్ఎస్ ఢిల్లీలో లేదు.. గల్లీలో లేదు

- బిజెపి అభ్యర్థులు గెలిస్తేనే గ్రామాలభివృద్ధి
- మెదక్ ఎంపి రఘునందన్ రావు



**మెదక్ ప్రతినిధి:డిసెంబర్ 06(సిరి న్యూస్)**బిఆర్ఎస్ పార్టీ డిల్లీ లో లేదు. గల్లీలో లేదని మెదక్ ఎంపి రఘునందన్ రావు విమర్శించారు.బిజెపి అభ్యర్థులు గెలిస్తేనే గ్రామాలభివృద్ధి చెందుతాయన్నారు.శనివారం టిఎన్జీఓ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకర్లతో మాట్లాడారు. ప్రజాస్వామ్యాన్ని వ్యతిరేకంగా ఐదు నుంచి పది లక్షల వరకు సర్పంచ్ పదవి కోసం వేలం పాటలు పాడుతున్నారని సర్పంచ్ పదవిని వేలంపాట పెట్టి కొనడం చాలా బాధాకరమన్నారు. వేలం పాటలు వేసి కొనే సర్పంచి పదవులను జిల్లాలో ఎంకరేజ్ చేయకూడదు వ్యతిరేకించాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే ఓటు హక్కును కొనడం అంటే అభివృద్ధిని అడ్డుకున్నట్టేనన్నారు. సర్పంచ్ స్థానానికి బిజెపి నుండి పోటీ చేసే అభ్యర్థులు బీర్లు. బిర్యాని పొట్లాలు పంచలేరన్నారు.కానీ గ్రామ అభివృద్ధి కోసం మాత్రం పాటుపడగలరని తెలిపారు. బిజెపి నుంచి పోటీ చేసే అభ్యర్థులు యువకులు ఔత్సాహికులు ఉన్నారని, దేశం కోసం గ్రామ అభివృద్ధి కోసం పాటుపడతారన్నారు. నా దురదృష్టకరం నా పార్లమెంటు పరిధిలో ఆరుగురు ఎమ్మెల్యేలు బిఅర్ ఎస్పార్టీ కి చెందిన వారు ఉన్నారు.ఇంకా మూడు సంవత్సరాలు వాళ్ళు పదవిలో ఉంటారు కానీ బిఆర్ఎస్ పార్టీ సర్పంచులు గెలిస్తే గ్రామ అభివృద్ధి కుంటు పడుతుందన్నారు.వాళ్లు గల్లీలో లేరు ఢిల్లీలో లేరని విమర్శించారు.పది సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఉపయోగ పడే రీతిలో పనిచేయలేదని ఆరోపించారు. నియోజకవర్గ అభివృద్ధికి వచ్చే ఐదు కోట్ల రూపాయల్ని ప్రభుత్వం ఎత్తివేసిందన్నారు. గ్రామాల్లో సిసి రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం వరకు అన్ని అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం నుండే నిధులు రావాలని, బీజేపీ సర్పంచ్ లను గెలిపిస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. 15 ఆర్థిక సంఘం నుండి ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా సిసి రోడ్లు మురుగు కాలువలు కల్వర్టు కోసం నిధులు వస్తాయన్నారు. రిటైర్ అయిన వారికి ప్రభుత్వం డబ్బులు ఇవ్వడం లేదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 3500 కోట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్ ఎలక్షన్స్ పెట్టాల్సి వచ్చిందన్నారు.పార్టీలకు, కులాల అతితంగ బిజెపి సర్పంచ్ అభ్యర్థులకు ఓట్లు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.సిద్దిపేట తరహాలో సంగారెడ్డి మెదక్ 7 కిలోమీటర్ల మీరా రింగ్ రోడ్డు సాంక్షన్ చేయించామన్నారు.గుమ్మడిదల నుంచి నర్సాపూర్ వరకు 765 డిజి జాతీయ రహదారికి డిపిఆర్ సిద్ధం చేశామన్నారు. ప్రతి పంచాయతీ పరిధిలో వార్డ్ మెంబర్ నుండి సర్పంచి స్థానాలు బీజేపీ పార్టీ గెలిచి తీరుతామని దీమా వ్యక్తం చేశారు.భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రం బిజెపి అని ధీమావ్యక్తంచేశారు. ఈ సమావేశంలో జిల్లా బిజెపి అధ్యక్షులు రాధా మల్లేష్ గౌడ్ మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు నవీన్ ప్రసాద్ జిల్లా కార్యదర్శి రంజిత్ రెడ్డి కల్కి నాగరాజ్ బిజెపి కార్యకర్తలు అభ్యర్థులుదితరులు పాల్గొన్నారు

# పదవ తరగతిలో మెరుగైన ఫలితాలే లక్ష్యం



**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ ప్రతినిధి:డిసెంబర్ 06(సిరి న్యూస్)** జిల్లాలో పదో తరగతి ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విద్యార్థులకు సూచించారు.పాపన్నపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ లో 10వ తరగతి విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించి విద్యా సామర్థ్యాలను పరీక్షించిన అనతరం పలు సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు లక్ష్యంగా విద్యాశాఖ అధికారులు ప్రతిష్ట ప్రణాళిక ద్వారా చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకుని పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల నియమావళి తప్పనిసరిగా అమలు చేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ ప్రతినిధి:డిసెంబర్ 06(సిరి న్యూస్)** అధికారులు ఎన్నికల సంఘం నియమాలను తప్పనిసరిగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ నుండి ఆర్వోలు ఆర్డీవోలు ఎంపీడీవోలతో సెల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. సెల్ కాన్ఫరెన్స్లో జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఫేజ్ 2 ఎన్నికల విత్ డ్రా ఉండడం వల్ల ఎన్నికల నియమాలని అనుసరించి సింబల్ అలాట్మెంట్ చేయాలని అధికారులను ఆదేశించారు. అభ్యర్థి యొక్క పేరు ఆల్ఫాబెట్స్ ఆర్డర్ ప్రకారం గుర్తులను కేటాయించాలన్నారు. పేజ్ 3 ఎన్నికల స్క్రూటినిని ఎన్నికల సంఘం నియమాల ప్రకారం చేపట్టాలని అధికారులకు పిలుపునిచ్చారు. సెల్ కాన్ఫరెన్స్లో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య తోపాటు ఎన్నికల అధికారులందరూ పాల్గొన్నారు.





# ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా..

- ఉంగరం గుర్తుకే ఓటేయండి..
- మీతో అనునిత్యం మీకు అండగా ఉంటా
- మీలో ఒకడిగా నిలబడి మీ తోడు ఉంటా
- ఘణపూర్ సర్పంచ్ అభ్యర్థి ఆకుల రవీ

**తూప్రాన్ డిసెంబర్ 6 సిరి న్యూస్ :** తూప్రాన్ మండలంలో జరుగుతున్న స్థానిక సాధారణ ఎన్నికలలో భాగంగా తూప్రాన్ మండలం ఘణపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి శనివారం రోజు తన ప్రచారంలో భాగంగా ఘణపూర్ గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ ఆకుల రవి గ్రామంలో తనకు తోచిన సాయ సహకారాలను గత పది సంవత్సరాల నుండి గ్రామస్తులకు అందుబాటులో ఉంటూ వారి అవసరాలను తీరుస్తున్నానని ఎవరికి ఏ అవసరమొచ్చినా ముందు ఉండి సహాయం సహకారం అందిస్తున్నా.. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ.. గ్రామంలో పదికిపైన గణపతి మండపాల వద్ద తోచిన ఆర్థిక సహాయం అన్నదాన కార్యక్రమాలు చేపడతానని అదేవిధంగా దసరా దుర్గా మాత నవరాత్రి పూజా కార్యక్రమాలలో భాగంగా తోచిన ఆర్థిక సహాయం అందజేస్తూ గ్రామంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని ఎండాకా లం రోజులలో తన సొంత ట్రాక్టర్ ట్యాంకర్ ద్వారా ప్రజలకు మంచినీటి సరపరా చేస్తున్నానని గ్రామంలో ప్రతి ఒక్కరి ఇంటి నిర్మాణం కోసం పేదవారు బా త్రూంలు నిర్మించుకున్న వారికి ఇతర అవసరాల కోసమైనా ఉపయోగపడే డస్టు కంకర మాత్రమే ఉచితంగా వారికి అందించే వాడినని అదేవిధంగా గ్రామంలో యూత్ బిల్డింగ్ లో ఉన్న యువకులకు వారికి ఉపయోగపడే పుస్తకాలను కూడా అందచేశానని అదేవిధంగా గ్రామంలో అనుకోని సమయంలో చనిపోయిన వ్యక్తి అంతక్రియల ఖర్చుకు తన వంతు ఆర్థిక సహాయంగా 5000 వేల రూపాయలు అందిస్తున్నానని నాకు ఉప సర్పంచ్ చేసిన అనుభవం ఉన్నదని గ్రామంలో ఎలాంటి అభివృద్ధి చేయాలో ఎలాంటి అవసరాలు ఉన్నాయో నాకు వాటీ గురించి నాకు తెలుసు బట్టి గ్రామాన్ని అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తానని ఘణపూర్ గ్రామ ప్రజలు ఈ యొక్క అవకాశాన్ని పెద్ద మనసు చేసుకొని నన్ను సర్పంచ్ అభ్యర్థిగా గెలిపిస్తే మరెన్నో మంచి పనులు చేస్తానని నేను గ్రామంలోనే ఉండి గ్రామా సేవకుడిగా నిలబడతానని అహం అహంకారాలు చూపించబోనని మీలో ఒకడిలా కలిసి ఉంటానని నన్ను ఆశీర్వదిం చి సర్పంచ్ అభ్యర్థిగా మీలో ఒక్కడిగా నాకు వచ్చినటువంటి ఉంగరం గుర్తు కు మీ యొక్క అమూల్యమైన ఓటు వేసి నన్ను భారీ మెజారిటీతో గెలిపించాలని మీ ఆకుల రవి గణపూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా వేడుకుంటున్న జై ఘణపూర్ జై జై ఘణపూర్ ప్రజలారా నా గుర్తు ఉంగరం గుర్తు కు ఓటు వేసి నన్ను మీ సర్పంచిగా గెలిపించాలని సదా మీ సేవలో పాలుపంచుకునే భాగ్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నాను

**మీ ఆకుల రవి.**



# ఊరికి ఉపకారి.. రాజయ్య సహకారి..!



**సంగారెడ్డి, డిసెంబర్ 6 (సిరి న్యూస్) :** అప్పుడెప్పుడో ఆయన్ని గ్రామస్తులు సర్పంచ్‌గా ఎన్నుకున్నారు..! కానీ నేటికీ ఆయన తనకు తోచిన మేరకు గ్రామానికి సేవ చేస్తున్నారు! గ్రామస్తులకు చేదోడు వాదోడుగా ఉంటున్నారు! తన వద్దకు వచ్చిన వారికి చేతనయినంత సాయం చేస్తున్నారు. అల్లాదుర్గం మండలం మాందాపురం మాజీ సర్పంచ్ కుందారం రాజయ్య

**సేవా నిరతి ఇది..!!**

సంపాదన కోసమే చాలామంది రాజకీయాల్లోకి వస్తున్న ఈ తరుణంలో రాజయ్య లాంటి వాళ్లు అరుదుగా కనిపిస్తుంటారు. యువత రాజకీయాల్లోకి రావాలని నాడు ఎన్టీఆర్ పిలుపునివ్వడంతో రాజయ్య టిడిపిలో చేరారు. క్రియాశీల కార్యకర్తగా పనిచేస్తుండగా, నాటి ముఖ్య నేత కరణం రామచంద్ర రావు ఆయన్ని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా ఎంపిక చేశారు. ఆ తర్వాత 1988లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ప్రజామోదం పొందారు. గ్రామానికే చెందిన సీనియర్ నేతను ఓడించి చరిత్ర సృష్టించారు. సర్పంచిగా మంచి మెజార్టీతో గెలుపొందారు. ఆ సమయంలోనే కరణం రామచంద్ర రావు రాష్ట్ర మంత్రిగా ఉన్నారు. కరణం సహకారంతో, ఆ తర్వాత మంత్రిగా ఉన్న మల్యాల రాజయ్య సహకారంతో గ్రామంలో సిసి రోడ్లు వేయించారు. సైడ్ డ్రైనేజీలను నిర్మించారు గ్రామపంచాయతీ భవనాన్ని కట్టించారు. అంతేకాకుండా అల్లాదుర్గం వరకు రోడ్డును మంజూరు చేయించారు. అల్లాదుర్గం నుంచి సిల్వర్ వరకు బీటీ రోడ్డు వేయించారు. 65 నిరుపేద కుటుంబాలకు పక్కా ఇండ్లను మంజూరు చేయించారు. సొంత డబ్బుతో గ్రామంలో దుర్గామాత ఆలయాన్ని నిర్మించారు. హనుమాన్ మందిర్ నిర్మాణానికి తన వంతు చేయూతనిచ్చారు. ఎంతో ముఖ్యమైన వైకుంఠ ధామం కోసం సొంత భూమిని అప్పగించారు. సర్పంచ్ పదవి నుంచి దిగిపోయిన తర్వాత కూడా ఊరి కోసం తన వంతు సేవ చేశ

- అప్పుడెప్పుడో సర్పంచ్‌గా ఎన్నుకున్నందుకు ఇప్పటికీ సేవ
- మాందాపురం మాజీ సర్పంచ్ సేవా నిరతి



# 9న రెండవ విడత శిక్షణకు హాజరుకావాలి

- ఎన్నికల మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ నోడల్ ఆఫీసర్ /డిఈ ఓ వెంకటేశ్వర్లు

**పటాన్ చెరు, డిసెంబర్ 6, (సిరి న్యూస్) :** గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో రెండవ విడత ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రిసైడింగ్ అధికారులకు ఈ నెల 9 వ తేదీన రెండవ విడత శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మాన్ పవర్ మేనేజ్‌మెంట్ నోడల్ అధికారి, జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండవ విడత ఎన్నికల నిర్వహణకు ఎన్నికల విధులు కేటాయించిన ప్రిసైడింగ్ అధికారులందరూ తమకు కేటాయించిన మండలంలోని శిక్షణా కేంద్రాలకు 9 వ తేదీన సూచించిన సమయానికి తప్పని సరిగా హాజరు కావాలని ఆయన సూచించారు.

**జిల్లాలోని మండలాల వారీగా శిక్షణా కేంద్రాలు ఇలా ఉన్నాయి :**

అందోల్ మండలం: జోగిపేట్ ఎన్.ఎం. ప్రభుత్వ డిగ్రీ కళాశాల

చౌటకూర్ మండలం: చౌటకూర్ రైతు వేదిక

పుల్కల్ మండలం: పుల్కల్ రైతు వేదిక

వట్పల్లి మండలం: వట్పల్లి ఆర్.ఎస్. గార్డెన్ ఫంక్షన్ హాల్

మునిపల్లి మండలం: మునిపల్లి తెలంగాణ మోడల్ స్కూల్

ఝరాసంఘం మండలం: ఝరాసంఘం రైతు వేదిక

కోహీర్ మండలం: కోహీర్ భారత్ ఫంక్షన్ హాల్

మొగుడంపల్లి మండలం: మొగుడంపల్లి రైతు వేదిక

రాయికోడ్ మండలం: రాయికోడ్ రైతు వేదిక

జహీరాబాద్ మండలం: జహీరాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల

శిక్షణా తరగతులు 9 వ తేదీ ఉదయం 10 గంటలకు, మధ్యాహ్నం 2 గంటలకు రెండు బ్యాచులుగా నిర్వహించ బడతాయని తెలిపారు.

ఎన్నికల ప్రక్రియలో ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, విధిగా తమ తమ శిక్షణా కేంద్రాలకు కేటాయించిన సమయానికి హాజరై శిక్షణ పూర్తి చేసుకోవాలని ప్రిసైడింగ్ అధికారులకు ఆయన స్పష్టం చేశారు.

## కొడకంచి మాదారం ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా నోడల్ అధికారి





**సిరి న్యూస్ జిన్నారం :** జిన్నారం మున్సిపాలిటీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేపడుతున్న ఎఫ్ ఎల్ ఎన్ మూల్యాంకన అభ్యసన పద్దతులను జిల్లా నోడల్ అధికారి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల బృందం పరిశీలించారు. శనివారం జిన్నారం మండలంలోని కొడకంచి మాదారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఉపాధ్యాయుల బృందం సందర్శించారు. ఈసందర్భంగా పాఠశాలల్లో అమలవుతున్న ఎఫ్ఎల్ఎన్ నైపుణ్య పద్ధతులను పరిశీలించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ...మూడవ తరగతి పూర్తయ్యేసరికి ప్రతి విద్యార్థికి అర్థం చేసుకొని చదవడం రాయడం తో పాటు గణిత నైపుణ్యాలను నేర్చుకొని ఉండాలని ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. జాతీయ విద్యా విధానం మేరకు విద్యార్థుల భవిష్యత్తు అభ్యాసనానికి ఈ ప్రక్రియ ఎంతగానో దోదం చేస్తుందని పేర్కొన్నారు. విద్యార్థుల్లోని నైపుణ్యాలను గుర్తించేలా వారికి అవసరమైన ప్రోత్సాహాన్నిస్తూ చదువును ఆసక్తికరంగా మార్చాలని అధికారుల బృందం ఉపాధ్యాయులకు వివరించారు. పాఠశాలల్లో అమలవుతున్న ఎఫ్ ఎల్ ఎన్ ప్రక్రియ తీరుపై విద్యార్థులను రాయించి, చదివించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బృందం సభ్యులు లక్ష్మీ, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌కి దళిత యువజన సంఘ నాయకులు నివాళి



**అందోల్ డిసెంబర్ 6 (సిరిన్యూస్) :** అందోల్ మండల్ రోళ్ళపాడు గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా శనివారం రోళ్ళపాడ్ గ్రామంలో అంబేద్కర్ సంఘ నాయకులు ఘన నివాళులు అర్పించారు. రోళ్ళపాడ్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహనికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మాట్లాడుతూ... ప్రజలందరికి సమాన హక్కులు, స్వేచ్ఛగా జీవించే హక్కును కల్పించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. అందరం రాజ్యంగ విలువలు కాపాడాలని ఆయన ఆశయ సాధనకు అందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ నారాయణ, పెద్దింటి లక్ష్మణ్, చింతకుంట కిషోర్, పెద్దింటి బాలయ్య, గ్రామ యువకులు, గ్రామ చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



## నందిగామ గ్రామంలో కాట సుధా ఇంటింటి ప్రచారం

- ఉంగరం గుర్తుకు ఓటువేసి విక్రమ్ గౌడ్ ను గెలిపించండి
- కాట సుధా శ్రీనివాస్ గౌడ్




**పటాన్ చెరు, డిసెంబర్ 6 (సిరి న్యూస్) :** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో, పటాన్ చెరు మండలం లోని నందిగామ గ్రామ సర్పంచ్ అభ్యర్థి విక్రమ్ గౌడ్ కి మద్దతుగా, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి కాట సుధా శ్రీనివాస్ గౌడ్ ఈరోజు విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి గడప గడపను సందర్శిస్తూ గ్రామ ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడి, కరపత్రాలను అందజేశారు. గ్రామ అభివృద్ధి, సంక్షేమం కోసం సమర్థమైన నాయకత్వం అవసరమని చెబుతూ, తమ అమూల్యమైన ఓటును ఉంగరం గుర్తుపై వేసి అధిక మెజారిటీతో సర్పంచ్ అభ్యర్థి విక్రమ్ గౌడ్ ని గెలిపించాలని గ్రామస్థులను కోరారు. ప్రచార కార్యక్రమానికి మహిళలు, యువత మంచి స్పందన ఇవ్వగా, గ్రామంలో ప్రచారం ఉత్సాహ భరితంగా కొనసాగింది.






# ఆధునిక వసతులతో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల

- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- రూ. 35 లక్షలతో ఏర్పాటు చేసిన నూతన కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

**పటాన్ చెరు, డిసెంబర్ 6 (సిరిన్యూస్)** :ఆసియా లోనే అతిపెద్ద పారిశ్రామిక వాడగా పేరు పొందిన పటాన్ చెరు నియోజకవర్గంలో విద్యార్థులకు పారిశ్రామిక రంగంలో ఉపాధి అవకాశాలు లభించాలన్న సమున్నత లక్ష్యంతో దశాబ్ద కాలం పాటు కృషి చేసి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేశామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శనివారం కళాశాలలో జెకె ఫెన్నార్, కిర్బీ పరిశ్రమల సౌజన్యంతో 35 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన నూతన కంప్యూటర్ ల్యాబ్ ను ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు కోసం జీవో జారీ కాగా ప్రస్తుత ప్రభుత్వంలో కళాశాల ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కళాశాల ప్రారంభమైన మొదటి సంవత్సరంలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా డిగ్రీ కళాశాలలో క్లాస్ రూమ్ లు ఏర్పాటు చేయడంతో పాటు కంప్యూటర్ ల్యాబ్ సైతం అందుబాటులోకి తీసుకొని రావడం జరిగిందన్నారు. తల్లిదండ్రుల ఆశలు వమ్ము చేయకుండా ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించి పటాన్ చెరు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు రాష్ట్ర జాతీయ స్థాయిలో మంచి పేరు తీసుకుని రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత సమాజాన్ని పట్టి పీడిస్తున్న డ్రగ్స్ ను తరిమి కొట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. కంప్యూటర్ ల్యాబ్ కోసం 35 లక్షల రూపాయల సిఎస్ఆర్ నిధులు కేటాయించిన జెకె ఫెన్నార్, కిర్బీ పరిశ్రమ యాజమాన్యాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలువురు విద్యార్థులు మాట్లాడుతూ అత్యంత నిరుపేద కుటుంబంలో నుండి వచ్చిన తమకు కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో సౌకర్యాలు అందించడం పట్ల ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# సర్వేనంబర్ 1లో అనుమతులు లేకుండా అక్రమ బ్లాస్టింగ్



- విచ్చలవిడి బ్లాస్టింగ్లతో భయాందోళన
- పట్టించుకోని రెవెన్యూ మైనింగ్ యంత్రాంగం

**సిరి న్యూస్ జిన్నారం** : విచ్చలవిడిగా జరుగుతున్న బ్లాస్టింగ్లు పై మున్సిపాలిటీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిన్నారం మున్సిపాలిటీ శివారులోని సర్వే నెంబర్ ఒకటిలో రాత్రింబవళ్లు తేడా లేకుండా అక్రమ మట్టి తవ్వకాలలో డ్రిల్లింగ్ చేసి బ్లాస్టింగ్లకు పాల్పడుతూ అటు ప్రజల ప్రాణాలకు ఇటు ఇల్లు పర్యావరణానికి ముప్పు వాటిలో ఏ విధంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తారు. ఈతంగానికి రెవెన్యూ మైనింగ్ శాఖల సంపూర్ణ సహకారం ఉండడంతో అక్రమార్కులు మరింత రెచ్చిపోతున్నారని చెబుతున్నారు. ఇప్పటికే రైతుల భూములను ప్రభుత్వం లాగేసుకోగా... ఆ భూముల్లో జోరుగా మట్టి రవాణాకు పాల్పడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా నియమ నిబంధనలు ఉల్లంఘిస్తూ బ్లాస్టింగ్లకు పాల్పడుతున్నారు. టిప్పర్లలో జోరుగా మట్టిని రవాణా చేస్తూ డబ్బులు దండుకుంటున్నారని తద్వారా సహజ సంపదను కొల్లగొడుతూ ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతున్నారని మండిపడుతున్నారు. అధికారులు సైతం ఫిర్యాదులు చేసిన చూసి చూడనట్లుగా వ్యవహరించడం పరిపాటిగా మారిందని మాపోతున్నారు. తమ గోడును వినే నాదుడే లేదని మున్సిపాలిటీ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ బ్లాస్టింగ్లతో సహజ సంపదకు నష్టం కలిగిస్తున్నారని బ్లాస్టింగ్ల వల్ల రాళ్లు ఎగిరి పడడం గోడలు బీటలు వాడడం నీరు గాలి కలుషితం కావడం లాంటి తీవ్ర పరిణామాలు ఎదురవుతున్నాయని ఆవేదన చెందుతున్నారు. ఇష్ట రాజ్యంగా అక్రమ బ్లాస్టింగ్లు జరుపుతున్నారని మున్సిపాలిటీ ప్రజలు వాపోతున్నారు. ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించాలని డిమాండ్ చేస్తున్నారు.

# అంబేద్కర్ సేవలు మరువలేనివి



**సదాశివపేట. డిసెంబర్ 6 (సిరి న్యూస్)** : భారత స్వాతంత్ర్య సమరయోధుడు, రాజ్యాంగ నిర్మాత, దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత, భారతరత్న డా. బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లోడే విశ్వనాథం, గౌంగుళూరి ప్రభు, కాంగ్రెస్ నాయకులు నాగరాజు గౌడ్, శంకర్ గౌడ్, శరత్ చంద్ర, ప్రేమ్ కుమార్, రవి, వెంకన్న, చిరు యువ సైన్యం మణి, లాజర్, వాజీద్,దిలీప్, నవీన్, చంటి, నాగరాజ్, జీవన్,ఎల్లేష్, భరత్, లడ్డు ,నరేష్, శ్రీను, వినోద్, సన్నీ,సుమన్,నందు, టోనీ, అడ్డు ,శశి, మతీన్, శివ, రాహుల్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశ సాధనకు కృషిచేయాలి



**సిరి న్యూస్ జిన్నారం** : జిన్నారం మున్సిపాలిటీ పరిధిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు మున్సిపాలిటీ ప్రజా ప్రతినిధులు యువకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ నాయకులు బండి శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ రాజ్యాంగంలో అన్ని వర్గాల ప్రజలకు హక్కులు కల్పించిన ఘనత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ కె దక్కుతుందన్నారు ప్రతి ఒక్కరు అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలని కొనియాడారు ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు యువకులు ప్రజలు పాల్గొన్నారు

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్



**అమీన్ పూర్, డిసెంబర్ 7, (సిరిన్యూస్)** : బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావును వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆడెల్లి రవీందర్, ఈ సందర్భంగా వారు ఇరువురు జిల్లా రాజకీయాలపై విస్తృతంగ చర్చలు జరిపారు, రానున్న రోజుల్లో పార్టీ అనేక కార్యక్రమాలతో ప్రభుత్వాన్ని ఎండ కడుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చ కుండా తెలంగాణ ప్రజలను మోసం చేసిన విధానాన్ని ప్రజలకు తెలియజేస్తూ పోరాటాలు ఉంటాయని, రాష్ట్రంలో త్వరలోనే బిజెపి అధికారంలోకి రానుందని, తెలంగాణలో కార్యకర్తలు నాయకులు కష్టపడి పనిచేయాలని సూచించారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.







## గందరగోళం మధ్య అభ్యర్థులకు

# ఎన్నికల గుర్తుల కేటాయింపు

**నార్సింగి, డిసెంబర్ 6 (సిరి న్యూస్) :** గ్రామ పంచాయతీ రెండవ విడత ఎన్నికల నేపథ్యంలో శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో అభ్యర్థులకు ఎన్నికల గుర్తులను కేటాయించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలలో పోటీ కోసం స్క్రూటినీ అనంతరం మండలం లోని 9 గ్రామ పంచాయతీలలో సర్పంచ్ బరిలో 46 అభ్యర్థులు ఉండగా, నామినేషన్ ఉపసంహరణకు చివరి రోజు అయిన శనివారం రోజు నలుగురు అభ్యర్థులు నామినేషన్లు ఉప సంహరించు కోగా చివరగా 42 మంది అభ్యర్థులు సర్పంచ్ బరిలో మిగిలారు. మండల వ్యాప్తంగా ఉన్న 80 స్థానాలకు స్క్రూటినీ అనంతరం 213 అభ్యర్థులు ఉండగా, 8 అభ్యర్థులు తమ నామినేషన్ లు ఉప సంహరించు కోగా 205 అభ్యర్థులు పోటీలో మిగిలారు. వార్డు సభ్యుల లో పెద్ద తండా 6, వల్లూరు నుంచి 4, జప్తి శివునూరు నుంచి 1, భీం రావు పల్లి 1, శంఖాపూర్ తాండా 2 వార్డు సభ్యుల స్థానాల కోసం ఒక్కరే నామినేషన్లు వేయగా మొత్తం 14 మంది ఏకగ్రీవంగా గా ఎన్నిక అయ్యారని ఎంపీడీఓ వంగా ప్రీతీ రెడ్డి తెలిపారు.

**కొసమెరుపు :** శనివారం మధ్యాహ్నం 3 గం నుంచి ఎన్నికలలో పోటీలో ఉన్న అభ్యర్థులకు గుర్తులు ప్రకటించాల్సి ఉండగా సాయంత్రం 6 గం దాటినా ప్రకటించక పోవడం తో అభ్యర్థులు అసహనం వ్యక్తం చేస్తూ వేచి చూశారు. ఇంతలో కార్యాలయ సిబ్బంది వచ్చి గుర్తుల పై అధికారుల నుంచి మంజూరి రాలేదని, శనివారం రాత్రి ఆలస్యంగా నైనా లేదా ఆదివారం ఉదయం 7 గం లకు కేటాయిస్తారని వెల్లడించారు. దీంతో అభ్యర్థులలో గందరగోళం, అసహనం నెలకొంది. పెద్ద పెద్ద మండలాలలో గుర్తులు ఇదివరకే ప్రకటించినా 9 గ్రామ పంచాయతీ లే ఉన్న చిన్న మండలంలో ప్రకటించడానికి ఆలస్యం ఎందుకు అని ప్రశ్నించారు. ఎట్టకేలకు 6:30 గం లకు గుర్తులను కేటాయిస్తూ ప్రతులను గోడల పై అతికించారు.



# డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం పనిచేస్తాం

- **పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మందుగుల గంగాధర్**
- **ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి**



**మెదక్ ప్రతినిధి:డిసెంబర్ 06(సిరి న్యూస్) :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం పనిచేస్తామని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మందుగుల గంగాధర్ తెలిపారు.శనివారం అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని మెదక్ పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులు అయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ ప్రజా జీవితంలో ఒక మహోన్నత నేత,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,భారతీయుల గుండెల్లో చిరస్మరణీయుడనీ అని గుర్తు చేశారు. ఆయన బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం చేసిన కృషిని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ఆయన బాటలో నడిచి ఆయన ఉన్నత ఆశయాల నెరవేర్పు కై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు అన్నారు. అంటరానితనం, అసమానతలు, వివక్షాలపై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు బీఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. కోట్లది మంది జీవితాల్లో వెలుగు నింపిన మహానుభావుడు అంబేద్కర్ అన్నారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. భారత రాజ్యాంగ సృష్టికర్త, రాజ్యాంగం ద్వారా దేశానికి దశ, దిశ చూపిన మహానుభావుడు అంబేద్కర్ అన్నారు. కేంద్రంలోని మోడీ సర్కార్ రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చెందుతుందని ఆరోపించారు. బీజేపీ ఆలోచన విధానాలను తిప్పికొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాగి అశోక్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బట్టి సులోచన, గోదల జ్యోతి, హరిత నర్సింగ్ రావు, గోదల కృష్ణ, పోచేందర్, మధుసూదన్ ముజాఫర్, ప్రభాకర్, అశోక్ పంతులు, ఉమర్ తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికల విధుల్లో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకం

**కొల్చారం డిసెంబర్ 6 ( సిరి న్యూస్) :** మండల కేంద్రమైన కొల్చారంలో శనివారం మూడో విడతలో జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి ప్రిసైడింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించిన జిల్లా విద్యాధికారి విజయ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమని అన్నారు జిల్లా ఎన్నికల మాస్టర్ శిక్షకులు జిల్లా సైన్స్ అధికారి మాట్లాడుతూ పోలింగ్ రోజుకు ఒకరోజు ముందు డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి ఉదయం 9 గంటల లోపు చేరుకొని సంబధిత పోలింగ్ కేంద్రం యొక్క మెటీరియల్సు తీసుకుని చెక్ చేసుకోవాలి అనంతరం పోలీస్ ఎస్కార్ట్ సాయంతో జోనల్ ఆఫీసర్ వెంబడి సంబంధిత పోలింగ్ కేంద్రానికి చేరుకోవాలి అదే రోజు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలి పోల్ డే రోజు ఉదయం 7 గంటలకు పోలింగ్ ను ప్రారంభించాలి మధ్యాహ్నం 1 గంటలకు పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్స్ ను సీలు వేయాలి అదే రోజు మధ్యాహ్నం రెండు గంటల నుండి స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారి సమక్షంలో కౌంటింగ్ ను ప్రారంభించాలి. అదే రోజు పోలింగ్ పూర్తయిన వెంటనే ఉపసర్పంచ్ ఎన్నిక పూర్తి చేసుకున్న తర్వాత బ్యాలెట్ బాక్స్ లను మెటీరియల్సు రిసెప్షన్ సెంటర్లో అందజేయాలి ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మాస్టర్ శిక్షకులు వరప్రసాద్ మండల విద్యాధికారి సత్యనారాయణ రావు లు పాల్గొన్నారు..

## అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాలు



**తూప్రాన్ డిసెంబర్ 6 (సిరిన్యూస్) :** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని తూప్రాన్ పట్టణంలో మరియు పదవ వార్డ్ లో శనివారం రోజు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి వర్ధంతి సంబర్ధంగా తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని పలు గ్రామాలలో అంబేద్కర్ సంఘం నాయకులు ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రజలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా గుర్తు చేసుకుంటూ భారతరత్న ఆర్థిక వేత న్యాయ కోవిదుడు భారత రాజ్యాంగ నిర్మాణంలో కీలక పాత్రధారి అందరికీ ఒకటే న్యాయం పేదవాడికి ధనికుడికి అని తేడా లేకుండా అంటరానితనం వివేక్షలపై అలుపెరుగని పోరాటాలు చేసిన మహనీయుడు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఇవే మా ఘన నివాళులు తెలుపుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల లు వేసి నివాళలు అర్పించిన వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న వివిధ గ్రామాలు తూప్రాన్ బ్రాహ్మణపల్లి పాడాలపల్లి నాయకులు ప్రజలు

# మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ జన్మదిన వేడుక సంబరం




**అందోల్ డిసెంబర్ 6 (సిరిన్యూస్)** :(మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ జన్మదినం సందర్భంగా శనివారం జోగిపేట పట్టణంలో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారీ జన్మదిన కేక్ ను కట్ చేసి ఒకరికొకరు తిని పించుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ డి బి. నాగభూషణం, మాజీ ఎంపిపి రామ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చాపల వెంకటేశం మాట్లాడుతూ అయనకు భగవంతుడు అయూరారోగ్యాలు ప్రసాదించాలని కోరుతూ ప్రజల శ్రేయస్సు కొరకు నియోజకవర్గం అభివృద్ధి కోసం ఆయన మరిన్నీ ఉన్నత పదవులు అధిష్టించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వీరభద్ర రావు, సార శ్రీధర్, బిర్ల శంకర్, పత్తి వీరేశం, ఆకుల శంకర్, పుర్ర సంతోష్, మోగులయ్య, దాసరి దుర్గేశ్, ఉస నాగరాజు, శంకర్ రావు, సటికే రాజు, దిలిఫ్ జైన్, యం.డి. గోరె, రఫిక్, బబ్లూ, ఇమ్రాన్ ఖాన్, తుడుం పోచయ్య, పరిపూర్ణం, కొడేకల్ నర్సింలు, శివ, జగదీష్, నాయకులు, కార్య కర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




# కాళ్లకల్ కాంగ్రెస్ కంచుకోటలో చీలికలు

**మనోహరాబాద్, డిసెంబర్6. సిరి న్యూస్)** : మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కాళ్ళకల్ గ్రామం కాంగ్రెస్ కు కంచుకోటగా ఉంది. గత మూడు పర్యాయాలుగా కాంగ్రెస్ పార్టీ నుండి బలపరిచిన అభ్యర్థులు సర్పంచులుగా గెలుపొందారు. ప్రస్తుతం ఈ కాంగ్రెస్ కంచుకోటలో రెండు వర్గాలుగా చీలిపోయాయి. ఒక వర్గంకు మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు నేతృత్వం వహిస్తుండగా మరో వర్గానికి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్చార్జ్ తూముకుంట నర్సారెడ్డి నేతృత్వం వహిస్తున్నారు. ఈ పర్యాయం సర్పంచులుగా ఇద్దరు అభ్యర్థులు ఒకే పార్టీ నుండి బరిలో నిలిచారు. మైనంపల్లి వర్గం నుండి కాంగ్రెస్ నాయకుడు మద్దూరి నాగరాజు సతీమణి నవ్యను బలపరచగా ఆమె సర్పంచిగా బరిలో నిలిచింది. నర్సారెడ్డి వర్గం నుండి





ఇటీవలే టిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ రాష్ట్ర ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి సన్నిహితుడైన పురం రవీందర్ కుమార్ ముదిరాజ్ కాంగ్రెస్ లో చేరారు. ఆయన సతీమణి తాజా మాజీ ఎంపీపీ పురం మౌనిక ను సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించారు. ఆమె సైతం సర్పంచ్ పదవి కోసం పోటీ చేస్తుంది. ఇదిలా ఉండగా మొదటి పర్యాయంలో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో కమ్మరి వెంకటేశం సర్పంచ్ గా పదవి చేపట్టారు. రెండవ పర్యాయంలో జూపల్లి మంజుల మల్లారెడ్డి కాంగ్రెస్ మద్దతుతో సర్పంచిగా పోటీ చేసి గెలుపొందారు. అనంతరం అప్పటి మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. మూడవ పర్యాయంలో ప్రస్తుత తాజా మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ ముదిరాజ్ బిజెపి కి రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరారు.

కాంగ్రెస్ మద్దతుతో ఆయన సర్పంచ్ గా పోటీ చేసి గెలుపొందారు. గెలుపొందిన తక్షణమే అప్పటి మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. గత రెండేళ్ల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా గజ్వేల్ నుండి బిజెపి తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేసిన ఈటెల రాజేందర్ సమక్షంలో తిరిగి బిజెపిలో చేరారు. ప్రస్తుతం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ మద్దతుతో మైనంపల్లి, నర్సారెడ్డిల గ్రూపు నుండి ఇద్దరు అభ్యర్థులు సర్పంచులుగా ఈ ఎన్నికల్లో తలపడుతున్నారు. దీంతో కార్య కర్తలు ఎవరికి ప్రచారం చేయాలో తలలు పట్టుకుంటున్నారు.

# జోగిపేటలో అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ శ్రేణులు నివాళి



**అందోల్ డిసెంబర్ 6 (సిరి న్యూస్)** : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా శనివారం జోగిపేట పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘన నివాళులు అర్పించారు. జోగిపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డిబి. నాగభూషణం, మాజీ ఎంపిపి రామ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు అల్మాయి పేట మోగులయ్య మాట్లాడుతూ ప్రజలందరికి సమాన హక్కులు, స్వేచ్ఛగా జీవించే హక్కును కల్పించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. అందరం రాజ్యంగ విలువలు కాపాడాలని ఆయన ఆశయ సాధనకు అందరం కృషి చేయాలని పిలుపనిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు వీరభద్ర రావు, చాపల వెంకటేశం, సార శ్రీధర్, బిర్ల శంకర్, వుస నాగరాజు, పుర్ర సంతోష్, ఆకుల శంకర్, ధిలిఫ్ జైన్, శంకర్ రావు, తుడం పోచయ్య, పరిపూర్ణం, నర్సింలు, ఎండీ గోరె, రఫిక్, బబ్లూ, ఇమ్రాన్ ఖాన్, శివ, జగదిష్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి



**నర్సాపూర్ డిసెంబర్ 6 (సిరి న్యూస్)** : భారతరత్న, రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి అట్టడుగు వర్గాల వికాసానికి పాటుబడిన మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం నర్సాపూర్ పట్టణంలో చిల్డ్రన్ పార్క్ లో ఉన్నా అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజారెడ్డి . మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మండల పట్టణ కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పార్టీ ముఖ్య నాయకులు ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించారు.

# ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ

**వెల్దుర్తి, డిసెంబర్ 06, (సిరి న్యూస్)** :మండల కేంద్రమైన వెల్దుర్తి రైతు వేదికలో శనివారం ఎంపీడీవో ఉమాదేవి ఆధ్వర్యంలో పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ ఇచ్చారు. మాస్టర్ ట్రైనర్ అంజాగౌడ్ ప్రిసైడింగ్ అధికారులు వార్డులో నిర్వహించాల్సిన విధులను , సర్పంచ్ ,వార్డు సభ్యుల ఎన్నిక లో బ్యాలెట్ పత్రాలను ను ఎలా ఉపయోగించాలో తెలిపారు.. ఓటర్లు వచ్చినప్పుడు ఏ ఏ జాగ్రత్తలు తీసుకోవాలి , నింపాల్సిన ఫారాలను తెలపడం జరిగింది. ఈ ఎన్నికల శిక్షణలో మండల విద్యాధికారి సీతారాం వెల్దుర్తి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య ఎంపీ ఓ నవీన్ పంచాయతీ సెక్రటరీ బలరాం రెడ్డి ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# హత్య కేసులో నిందితుడి అరెస్ట్



**తూప్రాన్ డిసెంబర్ 6 (సిరి న్యూస్) :** తూప్రాన్ సర్కిల్ పరిధిలోని వెల్దుర్తి గ్రామానికి చెందిన దాసరి నర్సమ్మ హత్య కేసును శనివారం రోజు విలేకరుల సమావేశంలో దాసరి సత్తయ్య తన భార్య దాసరి నర్సమ్మతో కలిసి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు వారికి వంశీ ప్రశాంత్ అనే ఇద్దరు కుమారులు ఉన్నట్లు తెలిపారు మంగళవారం రోజు సాయంత్రం 7:30 గంటల సమయంలో తన పెద్ద కుమారుడు భార్య మధ్య వంట గురించి గొడవ జరిగిందని ఆ తర్వాత భోజనం చేసి అందరూ నిద్రపోయామని తెలిపారు బుధవారం ఉదయం 6:00 గంటల సమయంలో భార్య నర్సమ్మ ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదని తాను తన కుటుంబ సభ్యులు గ్రామంలో వెతికి బంధువుల వద్ద అడిగినా ఆచూకీ దొరకలేదని తెలిపారు.. శుక్రవారం రోజు సాయంత్రం 4గంటల సమయంలో వెల్దుర్తి గ్రామానికి చెందిన సల్లా మహేష్ అనే వ్యక్తి తన సోదరుడు దాసరి శ్రీనివాస్‌కు ఫోన్ చేసి నెల్లూరు గ్రామ పరిధిలోని బక్క మర్రి వద్ద ఒక మహిళ మృతదేహం ఉన్నట్లు తెలిపారు ఈ విషయాన్ని తన సోదరుడు తనకు చెప్పగా తాను వెంటనే ఘటనా స్థలానికి వెళ్లి చూడగా తన భార్య నర్సమ్మ గా గుర్తించాడు.. మృతదేహం ముఖం నల్లబడి శరీరం కుళ్ళిపోయి పురుగులు పడ్డ స్థితిలో శవం ఉన్నదని గొంతుకు బట్టతో గట్టిగా బిగించి చంపినట్లు గుర్తించారు.. తమ గ్రామానికి చెందిన దారా మల్లేష్ సత్తయ్య కొడుకు తన భార్యతో గత కొన్ని రోజులుగా అక్రమ సంబంధం పెట్టుకున్నాడని ఒక రోజు ఇద్దరూ తన ఇంట్లోనే దొరికిపోవడంతో పెద్దలు మల్లేష్‌ను హెచ్చరించినప్పటికీ అతడు తన భార్యతో అక్రమ సంబంధం కొనసాగిస్తున్నాడని ఈ విషయమై రెండు ఇళ్లలో తరచూ గొడవలు జరుగుతున్నాయని తెలిపారు.. తన భార్యతో ఉన్న అక్రమ సంబంధానికి తెరదించడానికి మల్లేష్ తన భార్యను హత్య చేసి ఉంటాడని ఫిర్యాదు చెయ్యగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.. దర్యాప్తులో భాగంగా తుప్రాన్ సిఐ రంగకృష్ణ వెల్దుర్తి ఎస్ఐ రాజు సిబ్బంది దారా మల్లేష్ ను అదుపులోకి తీసుకొని విచారించగా బుధవారం రోజు నాడు దాసరి నర్సమ్మ ఇద్దరూ నెల్లూరు గ్రామ శివారుకు వెళ్లగా ఇద్దరి మధ్య అక్రమ సంబంధం గురించి గొడవ జరిగిందని నర్సమ్మ తన మాట వినకపోవడంతో ఇకపై రెండు కుటుంబాల మధ్య గొడవలు తప్పవని భావించి నర్సమ్మను గొంతు నులిమి చంపేశానని తరువాత అక్కడి నుండి వెళ్లిపోయారని తెలపడంతో నిందితుడు దారా మల్లేష్‌ను అరెస్ట్ చేసి తుప్రాన్ సి ఐ రంగ కృష్ణ రిమాండ్‌కు తరలించారు.. సమావేశంలో తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ తూప్రాన్ సిఐ రంగాకృష్ణ వెల్దుర్తి ఎస్ఐ రాజు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

## ట్రాక్టర్ ప్రమాదంలో గాయపడిన యువకుడు అక్బర్‌కు అత్యవసర సహాయం అవసరం



**చేగుంట డిసెంబర్ 06,సిరి న్యూస్) :** మెదక్ జిల్లా, కన్యారం గ్రామానికి చెందిన మహమ్మద్ అక్బర్ ఇటీవల తన వ్యవసాయ పొలంలో నాటు కోసం ట్రాక్టర్ తో దున్నుతుండుగా ట్రాక్టర్ (కేజీవాల్ )ప్రమాదంలో తీవ్రంగా గాయపడాడు. ప్రస్తుతానికి అతడిని కిమ్స్ హాస్పిటల్‌లో ఆసుపత్రి వైద్యులు శస్త్రచికిత్స కోసం సిద్ధం చేసారు. వైద్యుల ప్రకారం, అక్బర్ కోసం సుమారు 30 లక్షల రూపాయల సహాయం అత్యవసరంగా అవసరమని వెల్లడించారు. పేద కుటుంబానికి చెందిన అక్బర్, ఈ పెద్ద మొత్తాన్ని తన కుటుంబం స్వయంగా సమకూర్చడం అసాధ్యం. కుటుంబ సభ్యులు, గ్రామసభ్యులు, స్థానికుల సహాయాన్ని ఆశిస్తున్నారు. ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పరిస్థితి తీవ్రమైందని, ప్రాణాలు కాపాడటానికి సమయానికి సహాయం అందించడం చాలా ముఖ్యమని తెలిపారు.ఇతనికి కుటుంబ సభ్యులు, స్వచ్ఛంద సంఘాలు, మానవతావాది వ్యక్తులు ముందుకు రావాలని ప్రార్థించారు. ప్రజల సహకారం అక్బర్ జీవితం కాపాడటమే కాక, అతని కుటుంబానికి పెద్ద సాంత్వనను అందించగలదని వారు చెప్పారు.సహాయం చేయడానికి ఆసక్తి ఉన్నవారు ఫోన్‌పే / గూగుల్ పే ద్వారా డొనేషన్ చేయవచ్చని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఆసుపత్రి చిరునామా: కిమ్స్ హాస్పిటల్, మినిస్టర్ రోడ్, మెదక్ జిల్లా. పేద కుటుంబానికి మానవత్వం చూపి, ఒక ప్రాణాన్ని రక్షించడానికి స్థానికులు, యువత, సామాజిక సంస్థలు ముందుకు రావాలని అధికారులు కోరారు.

## మెదక్ సరస్వతి కాన్వెంట్ విద్యార్థుల అద్భుత ప్రదర్శనలు ఐదు బహుమతులు సొంతం

- రెండు జట్లు రాష్ట్రస్థాయిలో ఎంపిక

**కొల్చారం డిసెంబర్ 6 (సిరి న్యూస్) :** మెదక్ పట్టణంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న సైన్స్ ఫెయిర్ లో విద్యార్థులు అద్భుత ప్రదర్శన నిర్వహించారు మెదక్ పట్టణానికి చెందిన సరస్వతి కాన్వెంట్ కు చెందిన విద్యార్థులు 15 ప్రదర్శనలు నిర్వహించినట్లు వీటిలో ఐదు గంటలకు ఉత్తమ బహుమతి లభించగా రెండు జట్లకు రాష్ట్రస్థాయిలో సెలెక్ట్ అయినట్లు ఉపాధ్యాయ సిబ్బంది తెలిపారు విద్యార్థులు ఉత్తమ చేసినందుకు గైడ్ టీచర్లకు వైస్ ప్రిన్సిపల్ శ్రీవిద్య ప్రిన్సిపల్ ప్రిన్సిపల్ సుమిత్ర ప్రభాకర్ డైరెక్టర్ KLN దత్తు అందరికీ అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా మెదక్ జిల్లా డీఈవో మండల విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులు ప్రశంసించారు

# బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగించాలి

- మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరెళ్ళ మల్లికార్జున గౌడ్



**మెదక్ ప్రతినిధి:డిసెంబర్ 06(సిరి న్యూస్) :** అంబేద్కర్ స్ఫూర్తిని నేటి తరం యువత, విద్యార్థులు కొనసాగించాలని మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరెళ్ళ . మల్లికార్జున గౌడ్ సూచించారు. భారత రాజ్యాంగ సృష్టికర్త, రాజ్యాంగం ద్వారా దేశానికి దశ, దిశ చూపిన మహానుభావుడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని శనివారం మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సదర్భంగా మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరెళ్ళ. మల్లికార్జున గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్ మాజీ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు,మాజీ కౌన్సిలర్లతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికే కాదు ప్రపంచానికి ఆదర్శమైన వ్యక్తి, దిక్సూచి మార్గదర్శి పేర్కొన్నారు. ప్రజా జీవితంలో ఒక మహోన్నత నేత,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,భారతీయుల గుండెల్లో చిరస్మరణీయుడనీ అని గుర్తు చేశారు. ఆయన బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం చేసిన కృషిని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ ఆయన బాటలో నడిచి ఆయన ఉన్నత ఆశయాల నెరవేర్పు కై ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు అన్నారు. అంటరానితనం, అసమానతలు, వివక్షాలపై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు, కోట్ల మంది జీవితాల్లో వెలుగు నింపిన మహానుభావుడు అంబేద్కర్ అన్నారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్లు వంజరి.జయ రాజ్ ఆర్కే శ్రీనివాస్,మాయ మల్లేశం, నాయకులు ఏనుగుల. రాజు, మోచి. కిషన్, కండేల. సాయిలు తదితరులు ఉన్నారు.

## స్థానిక సంస్థల వేల వాహనాల తనిఖీ ముమ్మరం




**అల్లాదుర్గం, సిరి న్యూస్ (డిసెంబర్) :** పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు పోలీసులు వాహనాలతనికి ముమ్మరం చేశారు. శనివారం మండల కేంద్రంలోని రహదారిపై ఎఫ్ ఎస్ టి అధికారులు మహేష్ కుమార్, ఏఎస్ఐ గాలయ్య ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని వారు తెలిపారు. పోటీ చేస్తున్న అభ్యర్థులు మద్యం, ఇతర బహుమతులు రవాణా చేసే అవకాశం ఉన్నందున నిఘా పెంచామన్నారు.




# అవినీతి రహిత పాలనా మా లక్ష్యం



**పెద్ద శంకరంపేట డిసెంబర్ 6 (సిరి న్యూస్):** పెద్ద శంకరంపేట గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలు ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి అసూరి చంద్ర మురళి అన్నారు.. శనివారం పెద్ద శంకరంపేట కేంద్రంలోని పలు కాలనీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రత్యర్థుల విమర్శలు వాళ్ల నైతికతకే వదిలేస్తున్నామని పెద్ద శంకరంపేట గ్రామ ప్రజలు మంచి చెడు తెలిసిన వారిని అన్నారు.. సర్పంచ్ ఎన్నికల్లో మాకు వస్తున్న మద్దతును తట్టుకోలేక తప్పుడు ప్రచారాలకు తెరతీసారని విమర్శించారు.. ఎన్నికల్లో శంకరంపేట ప్రధాన సమస్య అయినటువంటి మురికి కాలువల నిర్మాణం, నాణ్యమైన సిసి రోడ్ల నిర్మాణంతోపాటు వీధి దీపాల నిర్వహణ గ్రామ పరిశుభ్రతకు తమ ప్రధాన అభివృద్ధి ఎజెండాగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు.. గ్రామ అభివృద్ధి పట్ల తన దృఢ నిబద్ధతను తెలియజేస్తూ " ప్రజల డబ్బు ప్రజల అవసరాలకే వినియోగం కావాలి, గ్రామపంచాయతీ నిధులు గ్రామం కొరకే ఖర్చు కావాలి అనే నినాదంతో అవినీతి రహిత పాలన అందిస్తానని అన్నారు ఎంపీ సురేష్ షెట్కర్, ఎమ్మెల్యే సంజీవరెడ్డి ల మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్నానని. ఈనెల 11న జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల్లో తమ తరపున బరిలో ఉన్న వార్డు మెంబర్లతో పాటు ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని పెద్ద శంకరంపేట ప్రజలపై పూర్తి విశ్వాసం ఉందని తెలిపారు..

